'సంబంధానుభూతి' మాసము 08.07.2016

# భగవంతుడు నా ప్రియమైన సంతానము

**1. స్వమానము** – భగవంతుడు నా ప్రియమైన సంతానము.

– నా ముద్దు బిడ్డా! నేను గతంలో లక్ష్యం లేని జీవితాన్ని గడిపాను, నా జీవితానికి అర్థమే లేకుండా ఉండేది... ఇప్పుడు నీ రూపంలో నాకు జీవించేందుకు ఒక ఆసరా లభించింది... నేను ఈ తనువు మరియు ధనాన్ని కాపాడుకునే వ్యర్థ చింతలలోనే గడిపాను కానీ ఇప్పుడు నీ రూపంలో నాకు వీటికి నిజమైన వారసుడు లభించాడు... ఇప్పుడిక నా బాధ్యతలను చూసుకుంటూ నాకు సుఖాన్ని ఇవ్వడానికి, నా బాధలను హరించడానికి నువ్వు వచ్చేసావు... ఇక ఈ తనువు-మనసు-ధనము అన్నీ నీవే, నావి కావు...

**2. యోగాభ్యాసం** –

1. ఒకవేళ మురళి వినే సమయంలో బుద్ధి ఎటైనా పరిగెడితే నా కొడుకు నన్ను సావధానపరుస్తాడు...
2. కర్మలు చేస్తూ మీ కొడుకును వినియోగించుకోండి. మధ్య మధ్యలో విశ్వంలోని ఏదో ఒక ప్రదేశానికి పావర్‌ఫుల్ సకాశ్‌ను ఇవ్వడానికి పంపించండి...
3. భోజనం చేసేటప్పుడు మీ కొడుకును మీతో కూర్చోబెట్టుకుని ప్రతి ముద్దను ముందు అతడికి పెట్టి తర్వాత మీరు స్వీకరించండి (లేకపోతే అతడు ఆకలితో ఉంటాడు, మీరు మాత్రం తినేస్తారు).
4. రాత్రి అతడిని ప్రేమగా మీ వద్ద పడుకోబెట్టండి (లేకపోతే అతడు రాత్రంతా మేలుకుని ఉంటాడు).
5. మీ కొడుకుతో ప్రేమగా మాట్లాడండి – నాకు ఒక్క విషయంలో మాత్రం బాధగా ఉంది. నువ్వు కేవలం ఈ ఒక్క అంతిమ జన్మలో మాత్రమే నాకు కొడుకుగా అయ్యావు, తర్వాత నాకు శ్రేష్ఠ ప్రపంచంలోని శ్రేష్ఠ రాజ్యాన్నిచ్చి నానుండి 5000 సంవత్సరాలు దూరంగా వెళ్ళిపోతావు...

**3. ధారణ** -

– నా కొడుకుకు నచ్చని విషయము నాకూ నచ్చదు. నా కొడుకు అనుక్షణం నాతోనే ఉంటాడు కావున నా సంకల్పం, మాట మరియు కర్మపై నాకు పూర్తి అటెన్షన్ ఉండాలి...

**4. చింతన** -

– భగవంతుడిని తమ కొడుకుగా అనగా తమ వారసుడిగా చేసుకోవడంలో అర్థం ఏమిటి?
– భగవంతుడిని వారసుడిగా చేసుకోవడం వలన కలిగే ప్రాప్తులు ఏమిటి?
– భగవంతుడిని కొడుకు రూపంలో తోడు పెట్టుకున్నప్పుడు మీలో వచ్చిన పరివర్తన ఏమిటి లేక మీ జీవితంలో ఎటువంటి విశేషతలు వచ్చాయి?

**5. కర్మయోగుల కొరకు** – ప్రియమైన కర్మయోగుల్లారా! మన జీవితంలో ఇది ఒక అమూల్యమైన అవిస్మరణీయ క్షణము, మనం చేసుకున్న పుణ్య కర్మలకు, మన భక్తికి ప్రతిఫలంగా స్వయంగా పరమాత్మ మన వద్ద కొడుకుగా అవతరించారు. వారు మనకు వారసుడిగా అయ్యి మనల్ని వారికి తండ్రిగా అయ్యే గౌరవాన్ని ప్రసాదించారు. దీని గాయనమే భక్తిలో నందుడు-యశోదలకు కృష్ణుడి రూపంలో మరియు దశరథుడు-కౌశల్యకు రాముడి రూపంలో జన్మ జరిగిందని చెప్తారు.